విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్

జనగామ రూరల్, జూన్ 19 : విధుల్లో వైద్యులు, ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. బుధవారం మండలంలోని పసరమడ్ల శివారు చంపక్ హిల్స్‌లోని మాతాశిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఓపీ బ్లాక్ ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులు, ప్రసూతి గదులు, లేబర్ వార్డును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు నిర్లక్ష్య ధోరణి వీడాలని, పేషెంట్లకు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు అందుబాటులో ఉండాలన్నారు. అన్‌లైన్ ద్వారా ఓపీ సేవలు పెంచి, నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. గర్భిణులకు వైద్యంతోపాటు ప్రసవాలపై దృష్టించాలని కోరారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, హాస్టల్, నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

'సెంట్రల్ బ్యాంకును తరలించొద్దు'

బచ్చన్నపేట, జూన్ 19 : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిని తరలించొద్దని పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, భాగ్యలక్ష్మి, నిడిగొండ శ్రీనివాస్, జంగిటి నరేశ్, దిడ్డిగ రమేశ్, గిద్దెల రమేశ్, కృష్ణ, ఎండీ మసూద్ బుధవారం ఆందోళన నిర్వహించి వినతి ప్రతాన్ని బ్యాంకు మేనేజర్ శివశంకర్‌కు అందించారు. కార్యక్రమంలో ఎద్దు హరీశ్, దాచేపల్లి నర్సింగరావు, గుర్రపు బాలరాజు, శ్రీధర్, బాపురెడ్డి, బాలమణి పాల్గొన్నారు.

నేడు నులిపురుగుల నివారణ దినోత్సవం

దేవరుప్పుల, జూన్ 19 : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి రవితేజ తెలిపారు. 19 ఏళ్లలోపు బాలలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఉచితంగా అందిస్తామన్నారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఆరోగ్య సిబ్బంది వెళ్లి భోజనానంతరం పిల్లలకు మాత్రలు ఇస్తారని ఆయన తెలిపారు. మరోవైపు నులిపురుగుల నివారణపై మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ ఉంటుందన్నారు.

గుడిసెవాసుల పోరాటం ఉధృతం

బచ్చన్నపేట, జూన్ 19 : మండల కేంద్రంలోని గోపాల్‌నగర్‌లో గుడిసె వాసుల ఉద్యమం రోజు రోజుకు ఉధృతమవుతున్నది. సీపీఎం నేతృత్వంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన పేదలు ఇక్కడ గుడిసెలు వేశారు. కర్రలు పాతి, గుడారాలు వేసుకుని రోజంతా ఉంటున్నారు. గుడిసె ముందు అలికి, ముగ్గులు పెట్టి అక్కడే పిల్లలతో కలిసి వంటా వార్పు చేసుకుంటున్నారు. గుడిసెవాసుల ఉద్యమం ఉధృతమవుతున్నది. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం నాయకులు చుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలి

నర్మెట, జూన్ 19 : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల బాధ్యులు కొలపురి రవి మహరాజ్ కోరారు. మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు బుధవారం వారు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఇరుగు బాబుమహరాజ్, గజ్జెల్లి నవీన్ మహరాజ్, గొలుకొండ ఉమ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూరు, జూన్ 19 : మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన కందుకూరి మల్లయ్య, మూడిక కిట్టయ్య, భూక్యా దుర్గయ్య ఇంటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుడు మాలోత్ రాజు రూ.50 కిలోల చొప్పున బియ్యం అందించారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

తరిగొప్పుల, జూన్19 : కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని జగ్గయ్యపేటలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గయ్యపేటకు చెందిన ఆవుల శ్యామ్, కోమల(36) దంపతులు. శ్యామ్ వివాహేతర సంబంధం కొనసాగిస్తుండంతో మానసిక వేదనకు గురైన కోమల బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి బత్తుల కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శానిటేషన్ సమస్యపై ఆగ్రహం..

మున్సిపల్ చైర్‌పర్సన్ పోడియం ఎదుట బైఠాయించిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు

- పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని మున్సిపల్ కౌన్సిల్‌లో సభ్యుల డిమాండ్
- చైర్‌పర్సన్ పోడియం వద్ద బైఠాయింపు

జనగామ, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : పారిశుధ్య కార్మికుల కొరతతో వార్డుల్లో పేరుకుపోతున్న దుర్గంధం, కుక్కలు, పందులు, కోతుల బెడద వంటి అంశాలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీ సభ్యులు నిరసన తెలిపారు. మున్సిపల్ అధికారులను నిలదీసినా సరైన సమాధానం రాకపోవడంతో చైర్‌పర్సన్ పోడియం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులంతా పట్టణంలోని సమస్యలపై ఏకరువు పెట్టారు. పదవీకాలం దగ్గర పడుతున్నా వార్డు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని, ఇలాగైతే మళ్లీ ప్రజల వద్దకు ఎలా వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తూ కమిషనర్, ఇతర విభాగాల అధికారుల పనితీరుపై మండిపడ్డారు. సమావేశం ప్రారంభమైన తర్వాత కౌన్సిలర్ గంగరబోయిన మల్లేశ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సరిపడా లేకపోవడంతో పట్టణంలో శానిటేషన్ నిర్వాహణ ఇబ్బందికరంగా మారుతున్నదని తెలిపారు. వెంటనే కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. దీనిపై అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో పట్టణంలో పెరుగుతున్న కాలనీలు, ఆవాసాల సంఖ్యకు అనుగుణంగా శానిటరీ కార్మికుల సంఖ్యను పెంచాలని బీజేపీ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, మల్లేశ్ పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా అన్ని పార్టీల సభ్యులు కలిసివచ్చారు. అనంతరం బీజేపీ సభ్యుడు హరిశ్చంద్రగుప్తా మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పట్టణ వార్డుల్లో రోడ్లపై గుంతలను పూడ్చాలని కోరారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ విభాగంలో పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడంతో భవన నిర్మాణ అనుమతుల విషయంలో జాప్యం జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ సభ్యురాలు జక్కుల అనిత మాట్లాడుతూ తన వార్డులో అదనంగా విద్యుత్ స్తంభాలు వేయాలని గతంలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ మున్సిపల్‌కు ఆదాయాన్ని సమకూర్చే పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సభ్యురాలు ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ సభ్యురాలు వంగాల కల్యాణి మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనులు జరగడంలేదని అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ సభ్యురాలు పేర్ని స్వరూప మాట్లాడుతూ శానిటేషన్ పనులు జరగడంలేదని, ఫలితంగా కాలువల్లో మురి కి పేరుకుపోయిందన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత మాట్లాడుతూ తన వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో ఎక్కడ చూసినా మురికి కూపంగా తయారైందని, చిన్న వర్షానికే డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాల కోసం ప్రతిపాదనలు పంపినా మోక్షంలేదని, చెత్త సేకరణ సరిగా జరగడంలేదన్నారు. ప్రైవేట్ శానిటేషన్ వాహనదారులు ఇంటి యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెట్‌బ్యాక్ లేకుండా కొత్తగా నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. కాగా, మొత్తం 26 ఎజెండా అంశాల్లో ఐదు అంశాలను తిరస్కరించిన కౌన్సిల్ టేబుల్ జెండాలకు ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్ కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, డీఈ, ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేనేజర్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభించని కాంట్రాక్టర్

తన వార్డులో మంజూరైన పనులను కాంట్రాక్టర్ ప్రారంభించడంలేదని, దీనిపై అధికారులు చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ సభ్యురాలు బండ పద్మ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యురాలు పాక రమ మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి మురికి నీరు రావడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెలువడి ప్రజలకు అసౌకర్యంగా ఉందన్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పరిష్కరించడంలేదన్నారు. బీఆర్ఎస్ సభ్యురాలు మల్లిగారి చంద్రకళ మాట్లాడుతూ వార్డు పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం లేదని, వెంటనే పనులు చేపట్టాలని కోరారు. బీఆర్ఎస్ సభ్యుడు మారబోయిన పాండు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చాలా చోట్ల గతంలో తిరస్కరించిన భవనాలకు ఇప్పుడు అనుమతులు ఇలా ఇస్తున్నారని అధికారులను నిలదీశారు.

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్‌కు మొక్కను ఇస్తున్న రమేశ్‌యాదవ్

రఘునాథపల్లి, జూన్ 19 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ నేతృత్వంలో బుధవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు మొక్కను అందించి ఆశీస్సులు తీసుకున్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కు రాజకీయంగా మంచి భవిష్యత్ ఉంటుందని కేసీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు పోరాడి పార్టీని బలోపేతం చేయాలని అధినేత సూచించారని రమేశ్‌యాదవ్ తెలిపారు.

అంగన్‌వాడీల్లో చిన్నారుల సంఖ్య పెంచాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జూన్ 19 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్ వైజర్లతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ప్రతిరోజు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీలోపు చిన్నారుల ఎత్తు, బరువు స్క్రీనింగ్‌ను కొలువాలన్నారు. సెంటర్లకు వచ్చే కోడిగుడ్లు, పాలు, పప్పు, కూరగాయలు, ఇతర వస్తువులు నాణ్యతగా ఉండేలా చూడాలని ఆయన కోరారు. స్టాక్ రిజిస్టర్‌ను నిర్వహించాలని, సెంటర్‌కు వచ్చే విద్యార్థులకు ఇంగ్లిష్ అల్ఫాబెట్లు, నంబర్లు, చేతిరాత వంటి బేసిక్‌లను నేర్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూవో జయంతి, డీసీపీవో రవికాంత్, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోలు రమాదేవి, ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీగా రాజమహేంద్రనాయక్ బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌కు మొక్కను అందిస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, జూన్ 19 : జనగామ వెస్ట్ జోన్ డీసీపీగా బీ రాజమహేంద్రనాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో పాటు జిల్లా జడ్జి డీ రవీంద్రశర్మను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. మరోవైపు డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజమహేంద్రనాయక్‌కు వెస్ట్‌జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో సిబ్బందితో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు ఘన స్వాగతం పలికారు. రాజమహేంద్ర నాయక్ 2010 గ్రూపు-1 అధికారి. ఆయన తొలుత వరంగల్ సీసీఎస్ ఏసీపీగా విధులు నిర్వహించారు. అనంతరం ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో డీఎస్పీ, భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ, కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ (నాన్ క్యాడర్)గా విధులు నిర్వర్తించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్రనాయక్ బాధ్యతలు స్వీకరించారు.

ఎంసీహెచ్‌లో 36 మందికి కు.ని ఆపరేషన్లు

దేవరుప్పుల, జూన్ 19: మండలానికి చెందిన 36 మంది మహిళలకు జనగామలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మండల వైద్యాధికారి రవితేజ విలేకరులకు తెలిపారు. ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకోదలచిన మహిళలు పీహెచ్‌సీలో ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. ఎంసీహెచ్‌లో డీపీఎల్ (డబుల్ పంక్చర్ లాప్రోస్కోపిక్) పద్ధతిన ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యులు శ్రీలక్ష్మి, శిరీష, సూపర్‌వైజర్ సత్యనారాయణ, సంపూర్ణ, రామకృష్ణ. ఏఎన్ఎంలు సుజన, కవిత,భాగ్యలక్ష్మి, పద్మశ్రీ, ఆశవర్కర్లు సరిత, లలిత, పర్వీన్, శోభ పాల్గొన్నారు.

బాధితుడికి బాల్యమిత్రుల చేయూత

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19 : మండలంలోని తాటికొండకు చెందిన నారబోయిన గోపా ల్ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. వైద్య పరీక్షలు చేసిన డాక్ట ర్లు ఆపరేషన్ చేయాలని, ఇందుకు సుమారు రూ. లక్ష వరకు ఖర్చు వస్తుందని తెలిపారు. సమాచారం తెలుసుకున్న గోపాల్ బాల్య మిత్రులు బుధవారం రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చారు. సాయం అందించిన వారిలో మల్లికార్జున్, మేఘమాల, సాహితీరెడ్డి, రమాదేవి, ఉమారాణి, రమ్యశ్రీ, దివ్య, కే తిరుపతి ఉన్నారు.

చిల్పూరు తహసీల్దార్‌పై విచారణ జరపాలి

జనగామ చౌరస్తా, జూన్ 19 : రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న తహసీల్దార్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ చిల్పూరు మండలంలో భూ సమస్యల పరిష్కారం కోసం వెళ్లిన ఐదుగురు రైతులపై తహసీల్దార్ అక్రమంగా కేసులు పెట్టించారని ఆరోపించారు. నాయకులు రాపర్తి రాజు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి పై దుష్ప్రచారం తగదు

పాలకుర్తి, జూన్ 19: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్ వీడుతారని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, దీనిని ఎవరూ నమ్మవద్దని పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై పర్వతగిరిలోని తన నివాసంలో ఎర్రబెల్లి పార్టీ శ్రేణులతో సమీక్షించారని నవీన్ తెలిపారు. ఈ క్రమంలో కొందరు కావాలని ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీని వీడుతారని ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎర్రబెల్లి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతారని, నాయకులు, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటారని ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, HANIF PANTHULU (New Name) S/o HASSAN SHAIK Previously called SHAIK HANIF PASHA (Old Name) and R/o H.No. 31-3-2108/2, TNGO's Colony, Phase-II, 100ft Road, Beside Ganapathy Committe Hall, Waddepally, Hanumakonda Dist.-506370, T.S., India Solemnly declare.

డాక్యుమెంట్స్ పోయినవి

★ఎం. వినోద్‌కుమార్ ఇ.నెం. 11-6-13 క్రిస్టియన్స్ కాలనీ, వరంగల్. ఇ.నెం. 6-63/1, గల ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 20889/2006, సర్వేనెం. 378, 380, 384 గ్రా॥ నాగారం, మం॥ కీసర, జి॥ మేడ్చల్ గల డాక్యుమెంట్స్ తేది. 11-6-2024 రోజున ఆటోలో రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళుతుండగా మార్గమధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు తీసుకొచ్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్రదించగలరు. సెల్ నెం. 7993284303.
NTW-000

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, జూన్ 19 : మండలంలోని నీలిబండ తండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు గుగులోత్ జగన్‌నాయక్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుడి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. జగన్‌నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరోవైపు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కుంచం హరీశ్‌అశ్విని దంపతుల కుమార్తె చన్విక చైత్య పుట్టిన రోజు వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై దీవించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, నాయకులు విమలాసోమానినాయక్, నియోజకవర్గ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీశ్, తుకారం, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున్ ఖర్గేతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, జూన్ 19: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీరెడ్డి బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డితో కలిసి వెళ్లిన యశస్వినీరెడ్డి కొద్దిసేపు మల్లికార్జునఖర్గేతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

విద్యా, వైద్యానికి సర్కారు ప్రాధాన్యం

- సాగునీటి సమస్య పరిష్కారమే ధ్యేయం
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కేజీబీవీ విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, జూన్ 19 : నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, ప్రతి ఎకరాకు సాగునీరు అందించమే సర్కారు లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని వసతులతో పాటు మెనూ అమలును పర్యవేక్షించారు. అనంతరం తరగతి గదులు, వంట గదులు, కంప్యూటర్ ల్యాబ్ లను శ్రీహరి పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లోని ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు, సలహాలను శ్రీహరి ఇచ్చారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యనందించాలని ఈ సందర్భంగా ఆయన అందించారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల దవాఖాన అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా కృషి చేస్తానని శ్రీహరి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

21న ప్రధానోపాధ్యాయులతో సమావేశం..

నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఈ నెల 21న కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పాఠశాలల స్థితిగతులు, విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, ఇతర అంశాలపై సమీక్షిస్తామని వివరించారు. ఈ సమావేశానికి ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు హాజరు కావాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్ ఆంజనేయులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సమత, స్వప్న పాల్గొన్నారు.

హెచ్ఎంకు సూచనలిస్తున్న కొమురయ్య

రిజిస్ట్రేషన్ ప్రకారమే నేమ్ బోర్డులు పెట్టాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19 : ప్రైవేటు పాఠశాలల యజమానులు తమ పాఠశాలల రిజిస్ట్రేషన్ ప్రకారమే నేమ్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని మండల నోడల్ అధికారి కొమురయ్య అన్నారు. బుధవారం మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్‌తో తనిఖీ చేశారు. కొమ